# "ఏకధ్వని"

## —తీర్థం

చీఫ్ ఇంజనీయర్ వారికి- వందనములు.

ఇంతకుముందు సిటీకి ట్రాన్స్‌ఫర్ కై రెండుసార్లు వ్రాసుకొన్నా యింత వరకూ ఆర్డర్లు రాలేదు. ఈ విషయం మీ దృష్టికి మరల తెచ్చుటకు మీ యింటి అడ్రసుకే వ్రాయాల్సివచ్చింది. తప్పుగా భావించరాదని మనవి. మీరు గవర్నమెంటుకు రెకమెండ్ చేసి ఇంకొక వారం రోజులలో ఆర్డర్లు యిప్పించగలరని నమ్ముతున్నాను.

విధేయతతో,

ఏ. బి. సి.

సూపరింటెండింగ్ ఇంజనీయర్.

(మీరు నూతనంగా నిర్మించే భవనం సిమెంట్ చాలని కారణంగా పని నిలిచినట్లు తెలిసింది. డేం పనికి సేంక్షన్ అయిన స్టాకు నుండి 2,200 సంచుల సిమెంటును మీ ఇంటి వద్దకు చేర్చు ఏర్పాట్లను చేసినాను, స్వీకరించండి.)

* * *

శ్రీ సూపరింటెండింగ్ ఇంజనీయర్ గారికి వ్రాసుకొన్నది :—

నా భార్య అనారోగ్యస్థితి కారణంగా సిటీకి బదలీకి గాను పెట్టుకొన్న నా అప్లికేషన్ మీ ఆఫీసునుండి చీఫ్ ఇంజనీయర్ వారికి ఇంకనూ పంపబడలేదని తెలియ వచ్చింది. నన్ను కరుణించి నావిన్నపాన్ని పైకి పంపగలరని వినయంగా కోరుతున్నాను.

డి. ఇ. ఎఫ్.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్

(లఘు సూచన :- నా అల్లుడు రంగూను నుండి రెండు డజన్ల ఫారిన్ వాచీలను ఈ సంక్రాంతికి తెచ్చి ఇచ్చాడు. రెండు వాచీలను ప్రత్యేకించి పోస్టుద్వారా మీ పేరుకు పంపిస్తున్నాను. పైకం విషయంలో విచారించవలసిన ప్రమేయం లేదు).

మాన్యులు — ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ వారికి —

నా స్వస్థలం సిటీ అయినా రెండువందల మైళ్ళ దూరంలోని "డివిజన్"లో ఆరు సంవత్సరాలనుండీ పనిచేస్తున్నాను. స్థిరాస్తి విషయాలలో చాలా ఆందోళన పడుతున్నాను. నాకు చేరాల్సిన ధాన్యం, ఇంటి బాడుగలు క్రమంగా నాకు అందకుండావుంది. ఎన్నిసార్లు ట్రాన్స్‌ఫర్‌కు వ్రాసుకొన్నా ఆర్డర్లు రాలేదు. ఈ బీదవానిపై దయవుంచి సూపరింటెండింగ్ ఇంజనీయర్ వారికి నావిషయం చెప్పి నాకు సహాయంచేస్తే సర్వకాలం ఋణపడి వుంటాను.

విధేయుడు,

జి. హెచ్. ఐ.

అసిస్టెంట్ ఇంజనీయర్.

ప్రత్యేకించి ఒకమాట :— 500 రూ. లు ఇస్తేగాని "మీకు ట్రాన్స్‌ఫర్ దొరికేది కష్టం" అని మీ ఆఫీసు మేనేజర్ నాకు గట్టిగా చెప్పాడు. ఇంతవరకు 350 రూ. లు లాగేశాడు. వానినుండి ఏం లాభంలేదు. నా అబ్బాయి ద్వారా రేపు 800 రూ. లను కవరులో పెట్టి మీకు అందజేయమని చెప్పినాను. ఈ అల్పమును ఘనంగా భావించి ఆర్డర్లు ఇప్పించండి.

* * *

శ్రీయుతులూ, మహనీయులూ అయిన అసిస్టెంట్ ఇంజనీయర్ వారికి —

గత నెలలో మీ యింటికి వచ్చినప్పుడు మీరు 25 రోజులు లీవుపెట్టి బొంబాయికి వెళ్ళినట్లు మీ ఇంట్లో చెప్పారు. నేను సిటీకి ట్రాన్స్‌ఫర్‌కు పెట్టుకొన్న దరఖాస్తు ఇంకా మీ టేబిల్ డ్రాయర్ లోనే వున్నట్లు

క్లార్క్ చెప్పాడు నా సోదరుడు సిటీలో హెచ్ ఎం టి లో పని చేస్తున్నట్లూ మేమిద్దరూ వేర్వేరుగా వుండటం కష్టమని విన్నవించుకొన్నాను నన్ను సిటీకి మార్పు చేస్తే మా జీవనం సుఖమయం కాగలదు దయచేసి నా అర్జీని మీరె మెండేషనులో ఎగిక్యూటివ్ ఇంజనీయర్ వారికి పంపిన మీ సహాయాన్ని యావజీవము మరచిపోను

జె కె ఎల్
జూనియర్ ఇంజనీర్

(మా ప్రాంతంలో స్టెయిన్ లెస్ స్టీల్ పాత్రలు చౌకగా దొరుకుతున్నవి ఒక బిందె ఒక బకెట్టు ఒక కేరియర్ జవాను లింగయ్య ద్వారా మీకు పంపిస్తున్నాను నిరాకరించక నాకు సహాయం చేయగలరని నమ్ముతున్నాను)

ప్రత్యక్షదైవం శ్రీవారి పాదపద్మములకు "
నమస్కారాలు ఈ జాబు మీరు చదువుతున్నప్పటికే నేను సిటీకి పదిమైళ్ళ దగ్గర్లో వుంటాను ఈ సాహసాన్ని మీకు చెప్పకుండా చేసినందుకు మన్నించండి నా పుట్టింటికి సిటీకి ఓ సారి పంపించమని పలుసార్లు ప్రాధేయపడింది మీకు జ్ఞానం రాకుండా పుడదు నా తండ్రిగారిపైని కోపానికి ఫలితాలం ఈ శిక్ష? మీరు చేసే జూనియర్ ఇంజనీయర్ పని గొప్పదే అయినా మా నాన్న ఒకప్పుడు డెప్యూటీ కలెక్టర్ పని చేశారు ఒక నెలరోజుల్లో తిరిగి వస్తాను గయ్యాళి రావద్దని ఇంటినుండి గెంటించవలదు

ప్రతిపాత్రురాలు
ఎం ఎన్ ఓ

ముద్దుమాట మీకు ఇష్టమైన గుమ్మడి పండుహల్వా మామిడికాయ పులిహోర స్టీల్ డబ్బాలో పెట్టి అలమార్లో పెట్టాను

## ఆత్మ విశ్వాసం

—నాగభైరవ ఆదినారాయణ

ఇది క్షీర సాగరం
ఇందులో అలలు మహమందరం
ఇక్కడ భయంకర జంతువులు
నర్తిస్తాయి
చిన్నచేపలను హాయిగా భక్షిస్తాయి
అరుణారుణ సూర్యోదయం అత్ర
చూసిన వారెవరైనా ఉన్నారా అంటే
నాస్తి
అనంత కాలంను ఓ ఈనాటివరకు
అలలు అందంగా ఉన్నా లేవలేదు
కంఠంవరకు
కాని నేడు సూర్యోదయం ఔతుందని
వెలుగురేఖ జీవితంలో
అడుగిడుతుందని
భావిస్తున్నాయి అలలు
అవి కానేకావు కలలు
ఇప్పుడు ఓ అల పైకి లేస్తుంది
భయంకర జంతువులను నాశనం చేస్తుంది
ఆ కెరటానికి నేనే ఔతాను
ఈ అవకాశాన్ని సద్వినియోగం
చేస్తాను

మూడు నెలల తరాత తెలియ వచ్చిందేమిటంటే అందరికీ సిటీకి ట్రాన్స్‌ఫర్ వచ్చిందట